క్లుప్తంగా

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం



సూపరింటెండెంట్‌కు చెక్ అందజేస్తున్న దాతలు

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయ నిత్యాన్నదాన పథకానికి గూనపాలెంకు చెందిన కిల్లంశెట్టి మోహనరావు, గోవిందమ్మ దంపతులు రూ.1,01,116 విరాళం అందజేశారు. ఈ మేరకు మంగళవారం ఈమేరకు మంగళవారం ఆలయ అనివెట్టి మండపంలో అర్చకుల సమక్షంలో సూపరింటెండెంట్ కె.వెంకటేశ్వరరావుకు చెక్ అందించారు.

జడ్జిని కలిసిన బార్ అసోసియేషన్ ప్రతినిధులు



పుష్పగుచ్ఛం అందిస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా 3వ అదనపు జడ్జి, ఫ్యామిలీ కోర్టు జడ్జి కె.శ్రీదేవిని జిల్లా బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రతినిధులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఫ్యామిలీ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్, బార్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షుడు వాన కృష్ణచంద్ కార్యవర్గాన్ని పరిచయం చేశారు. జడ్జిని కలిసిన వారిలో నూతన అధ్యక్షుడు ఎన్ని సూర్యారావు, ఉపాధ్యక్షుడు గొంటి చంద్రమోహన్, జనరల్ సెక్రటరీ పి.రాము, జాయింట్ సెక్రటరీ ఎన్.చిన్నారావు, కోశాధికారి ఏఎల్.నారాయణ, లైబ్రరీ సెక్రటరీ ఎం.భవానీప్రసాద్, స్పోర్ట్స్ సెక్రటరీ జి.భాస్కరరావు, మహిళా ప్రతినిధి వి.హరిప్రియ, డి.సరళకుమారి, పి.పద్మజ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: బడివానిపేట పంచాయతీ జాలారు కొయ్యాం గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.8 లక్షలతో నిర్మించనున్న సిమ్మెంట్ రోడ్డు పనులను ఎంపీపీ మొదలవలస చిరంజీవి మంగళవారం ప్రారంభించారు. గ్రామాల్లో మౌలిక వసతులకు ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ కారితాతారావు, నాయకులు ఎంఎస్ రాజు, పాపారావు, హరికృష్ణ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు పరామర్శ



వెంకటరావును పరామర్శిస్తున్న రామమనోహర్‌నాయుడు

లావేరు: శ్రీకాకుళం తహసీల్దార్ నిడిగంట్ల వెంకటరావు తల్లి దుర్గమ్మ, భార్య పద్మజ ఇటీవల మృతి చెందడంతో వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు మంగళవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతో పాటు లావేరు మాజీ జెడ్పీటీసీ ఎస్.త్రినాథ్, నాయకులు ఉన్నారు.

నేటి నుంచి ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ జాతీయ సేవాపథకం యూనిట్–7 ఆధ్వర్యంలో ఈ నెల 19 నుంచి 25 వరకు ప్రత్యేక సేవా శిబిరం నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ సీహెచ్‌ఏ రాజేంద్రప్రసాద్ మంగళవారం తెలిపారు. ప్రోగ్రాం అధికారి తొత్తడి భవానీ పర్యవేక్షించనున్నారని చెప్పారు. వారం రోజుల పాటు కొనసాగే ఈ శిబిరాన్ని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు ప్రారంభిస్తారని పేర్కొన్నారు. పారిశుద్ధ్యం, పచ్చదనం పరిశుభ్రత, సేవా, అవగాహన కార్యక్రమాలు, వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు వివరించారు.

నిత్యావసర సరుకుల వితరణ



నిత్యావసర కిట్లతో కమిటీ సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: పట్టణంలోని కళింగ రోడ్డులో ఉన్న ఫిర్దోసి మసీదులో ముస్లిమ్ జాయింట్ యాక్షన్ కమిటీ, ఆలిండియా మిల్లి కౌన్సిల్ ఆధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా పేదలకు నిత్యావసర సరుకులను మంగళవారం పంపిణీ చేశారు. సేమియా, పంచదార,ఆయిల్, గోధుమ పిండి, డ్రైఫ్రూట్స్, బియ్యం, నెయ్యి ప్యాకెట్లతో కూడిన కిట్లు అందజేశారు. కార్యక్రమంలో పట్టణ సభ్యులు పాల్గొన్నారు.

జన సంక్షేమమే జగనన్న ఆకాంక్ష



రణస్థలం: పాతర్లపల్లిలో జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్లు అతికిస్తున్న విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



ఎచ్చెర్ల క్యాంపస్: పొన్నాడ పంచాయతీ వెంకటన్నగారిపేటలో కరపత్రాలు అందిస్తున్న నాయకులు నేతింటి నీలం, పాదిలాపు వెంకటరమణ, పొన్నాడ శేఖర్‌బాబు

- విజయనగరం ఎంపీ బెల్లాన, ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్
- జగనన్నే మా భవిష్యత్‌కు విశేష స్పందన

రణస్థలం: సీఎం జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమితంగా ప్రజాదరణ పొందాయని.. ప్రజల సంతోష ఫలితమే జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్ నినాదమని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలం మండలం పాతర్లపల్లి గ్రామ సచివాలయ పరిధిలో మంగళవారం జగనన్నే మా భవిష్యత్ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు వివరిస్తూ వారి అంగీకారంతో జగనన్న స్టిక్కర్లు అంతికించారు. లబ్ధిదారులు సంపూర్ణ మద్దతు తెలుపుతూ 82960 82960 నంబర్‌కు మిస్డ్‌కాల్ ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతీ పేదవాడి అవసరాలు గుర్తించి, వాటిని నూటికి నూరుశాతం అమలు చేయడమే సీఎం జగన్ ఏకైక లక్ష్యమని చెప్పారు. మహిళ సాధికారిత సాధించేలా సంక్షేమ పథకాలన్నీ వారికే అందిస్తున్నట్లు చెప్పారు. గృహసారథులు, వలంటీర్లు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలు విశేషంగా పని చేస్తున్నారని.. ఇదే ఒరవడి కొనసాగిస్తూ 2024లో జగన్నను మరోసారీ సీఎం చేయాలని కోరారు. కార్యక్రమంలో రణస్థలం జెడ్పీటీసీ టొంపల సీతారాం, మండల జేసీఎస్ ఇన్‌చార్జి చిల్ల వెంకటరెడ్డి, పాతర్లపల్లి సర్పంచ్ గొర్లె రాధాకృష్ణ, నాయకులు మైలపల్లి కామరాజు, లోలుగు కృష్ణ, లంక సంతు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



జి.సిగడాం: డీఆర్‌వలసలో కరపత్రాలు అందిస్తున్న కన్వీనర్లు, గృహ సారథులు



లావేరు: మురపాకలో పథకాలు వివరిస్తున్న సచివాలయ కన్వీనర్లు, నాయకులు



రణస్థలం: జె.ఆర్.పురంలో ప్రచారంలో పాల్గొన్న సర్పంచ్ బవిరి రమణ, దన్నాన సీతారాం



శ్రీకాకుళం అర్బన్: 12వ డివిజన్‌లో పథకాలు వివరిస్తున్న పార్టీ నేతలు ఇద్దుమాల శోభన్, వలంటీర్లు

పార్టీలకు అతీతంగా పథకాల అమలు



నీలాపురంలో పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

లావేరు: ఇంటింటా సంక్షేమ పాలన అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు మళ్లీ అండగా నిలవాలని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. లావేరు మండలం నీలాపురం, మెట్టవలస గ్రామాల్లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి పథకాల లబ్ధిని వివరించి కుటుంబ సభ్యులకు కరపత్రాలు అందజేశారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల హామీలు అన్నింటిని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మీసాల సీతన్నాయుడు, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, ప్రధాన కార్యదర్శి దేశెట్టి తిరుపతిరావు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు షేక్‌చాన్ బాషా, బుడతవలస పంచాయతీ సర్పంచ్ రౌతు సురేంద్ర, ఉప సర్పంచ్ రౌతు ఆదిలక్ష్మి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, ఎంపీడీఓ కె.సురేష్‌కుమార్, ఈఓపీఆర్‌డీ వి.విశ్వేశ్వరరావు, పీఆర్, హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు ఎల్.అప్పన్న, కె.అప్పలనాయుడు, బి.శివబాబు, ఎంఈఓ ఎల్.ఈశ్వరరావు, ఏపీఎం బి.మాధవీలత, ఉపాధి ఏపీఓ ఆర్.సత్యవతి, మాజీ ఎంపీటీసీ రౌతు పెంటన్నాయుడు, సచివాలయం కన్వీనర్లు రేవళ్ల నాగరాజు, రౌతు చిరంజీవి, కరిమజ్జి ప్రతాప్, మహిళా అధ్యక్షురాలు ఎం.విజయలక్ష్మి, నాయకులు రౌతు సతీష్, బొడసింగి సూర్యారావు, పిన్నింటి రమణ, మీసాల లక్ష్మణరావు, రౌతు రామినాయుడు, గొర్లె రాము, నేదురు గొల్ల, కేశం సూర్యనారాయణ, మీసాల గడ్డియ్య, మీసాల లక్ష్మునాయుడు, ముద్దన నారాయణరావు, కిల్లారి గొల్ల తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



ధర్నా నిర్వహిస్తున్న ఉద్యోగులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీజేఏసీ అమరావతి, అనుబంధ సంఘాల నాయకులు, ఉద్యోగులు మంగళవారం నల్ల రిబ్బన్లు ధరించి ధర్నా నిర్వహించారు. శ్రీకాకుళం అంబేడ్కర్ జంక్షన్ సమీపంలోని రెవెన్యూ గెస్ట్ హౌస్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ తక్షణమే సీపీఎస్ రద్దు చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా చైర్మన్ కె.శ్రీరాములు, జనరల్ సెక్రెటరీ ఎస్.వి.రమణ, ఏపీఎంఎస్‌ఆర్‌ఏ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షుడు దిలీప్ చక్రవర్తి, మురళీధర్ నాయక్, కోశాధికారి జి.ఎల్.ఇ.శ్రీనివాసరావు, శ్రీకాకుళం యూనిట్ కార్యదర్శి డి.ప్రకాష్ రావు, అసోసియేట్ అధ్యక్షుడు ఎస్.గణపతిరావు, సచివాలయం ఉద్యోగుల రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఎస్.గోవింద్, సచివాలయ ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్, ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నేత నానాజీ, భాష పండిత ఉపాధ్యాయ ఉద్యోగుల అధ్యక్షుడు పి.వసంతరావు, సీపీఎస్ ఉద్యోగుల జిల్లా కార్యదర్శి సూరిబాబు, వీఆర్‌వోలు, వీఆర్‌ఏల సంఘ నాయకులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి విజేతకు అభినందనలు



నళినీ సుధాకర్‌ను అభినందిస్తున్న వాకర్స్‌క్లబ్ ప్రతినిధులు

శ్రీకాకుళం అర్బన్: జాతీయ, అంతర్జాతీయ స్థాయి నడక పోటీల్లో అనేక అవార్డ్స్, రివార్డ్స్ తీసుకువస్తూ శ్రీకాకుళం జిల్లా పేరు ప్రఖ్యాతులు నిలబెడుతున్న ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎస్.నళినీ సుధాకర్‌కు వాకర్స్‌క్లబ్ ప్రతినిధులు మంగళవారం అభినందనలు తెలిపారు. శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ నెల 16న హైదరాబాద్ రైల్వే స్టేడియంలో జరిగిన జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అవార్డు తీసుకురావడం గర్వకారణమన్నారు.కార్యక్రమంలో హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు జి.వాసుదేవరావు, డే అండ్ నైట్ ఆస్పత్రి వ్యవస్థాపకులు డాక్టర్ కె.పాండు రంగారావు, క్లబ్ సభ్యులు జి.ఇందిరాప్రసాద్, ఎస్.జోగినాయుడు, ఎన్.ఈశ్వరరావు, గోలీ సంతోష్, ఉమా, నల్లబాటి కృష్ణమూర్తి, పట్నాన రామారావు, జి.లక్ష్మి, పి.వినీల, వి.సోమశేఖరరావు, సింహాద్రి వేణుగోపాల్, ఐకె.రావు, అంధవరపు రవి, జామి రాధాకృష్ణ పాల్గొన్నారు.

వడదెబ్బతో జాగ్రత్త



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ పద్మావతి

గార: వడదెబ్బకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శ్రీకూర్మం పీహెచ్‌సీ వైద్యాధికారి పద్మావతి అన్నారు. మంగళవారం అంపోలులో వడదెబ్బకు గురైన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎండలో ఎక్కువసేపు పనిచేసే సమయంలో చెమట రూపంలో నీరు ఎక్కువగా బయటకు వెళ్లిపోతుందన్నారు. తరువాత తలనొప్పి వంటి లక్షణాలు ఏర్పడతాయన్నారు. వెంటనే అప్రమత్తమై నీడ, గాలి తగిలే ప్రదేశంలోకి వెళ్లాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులోకి ఉంచుకోవాలన్నారు.

గుమడాంలో వైద్య శిబిరం



ఆరోగ్య తనిఖీలు చేస్తున్న డాక్టర్లు

లావేరు: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గుమడాం పంచాయతీ ఉప సర్పంచ్ దురగాసి ధర్మారావు అన్నారు. గుమడాంలో మంగళవారం రాగోలు జెమ్స్ ఆస్పత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామస్తులకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, నాయకులు ముప్పిడి శ్రీరాములు, జగ్గురోతు తవిటినాయుడు, నాగం కనకరాజు, ముప్పిడి జనార్ధనరావు, జెమ్స్ పీఆర్‌వోలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాకారిణికి సత్కారం



రూపాదేవిని సత్కరిస్తున్న నాయకులు

జి.సిగడాం: జాతీయ పారా బ్యాడ్మింటన్‌లో బంగారు పతకం సాధించిన సంతవురిటి గ్రామానికి చెందిన పడాల రూపాదేవిని మంగళవారం ఘనంగా సత్కరించారు. జాతీయ స్థాయిలో జరిగిన పోటీల్లో రూపాదేవి బంగారు, రెండు వెండి పతకాలు సాధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రణస్థలం మండలానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు పైడి శ్రీనివాసరావు, సర్పంచ్ బూరాడ లక్ష్మణరావు, ఎచ్చెర్ల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఎం.ప్రకాశరావు, ఉప సర్పంచ్ చందనాల గణపతి, నాయకులు రంగారావు సత్కరించారు. కొంత ఆర్థిక సాయం అందించారు.

మజ్జిగ పంపిణీ



మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: పాలకొండ రోడ్డులోని విజయగణపతి ఆలయం వద్ద మంగళవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఆలయ ధర్మకర్త వీనస్ హరి ఆధ్వర్యంలో బాటసారులకు, చిన్నారులకు మజ్జిగ పంపిణీ చేశారు.

సచివాలయాల్లో ఆధార్ సేవలు

రణస్థలం: మండలంలో అన్ని గ్రామ సచివాలయాల్లోనూ ఆధార్ సేవలు ప్రారంభించినట్లు ఎంపీడీఓ వి.ధనుంజయరావు తెలిపారు.కోటపాలెం సచివాలయంలో ప్రత్యేక ఆధార్ మొబైల్ డ్రైవ్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లు దాటిన చిన్నారులతో తప్పనిసరిగా వేలిముద్రలు అప్‌డేట్ చేయించాలని సూచించారు. పారదర్శకంగా ఆధార్ నమోదు జరగాలని చెప్పారు. సరైన ధ్రువపత్రాలు లేకపోతే వయసు చేర్పులు, మార్పులు చేయరాదని స్పష్టం చేశారు. అనంతరం పాతర్లపల్లి సచివాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శ్రీధర్, శ్రీదేవి పాల్గొన్నారు.

శివకామేశ్వర స్వామికి దీపాలంకరణ



దీపాలంకరణలో స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని మొండేటి వీధిలో శివకామేశ్వరస్వామి దేవాలయంలో మాస శివరాత్రి సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం అష్టోత్తర దీపాలంకరణ సేవ, మంగళహోతులు నిర్వహించారు. కార్యక్రమంలో శిరిడీసాయి సేవా సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

బుడగట్లపాలెంలో ఏర్పాట్ల పరిశీలన



ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్, అధికారులు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులకు బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ఏర్పాట్లు పరిశీలించారు. శిలాఫలకం ఏర్పాటు, ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు, వర్చువల్ ముఖాముఖికి అవసరమైన ఏర్పాట్లపై ఆరా తీశారు. ఇక్కడ 42 ఎకరాల్లో రూ.366 కోట్ల అంచనా వ్యయంతో ఫిషింగ్ హార్బర్ నిర్మించనున్నారు. కార్యక్రమంలో ఏపీ ఎంఐడీసీఎల్ ఎస్ఈ టి.జయప్రసాద్, ఈఈ వి.గోపీనాథ్, మత్స్యశాఖ డీడీ పి.వి.శ్రీనివాసరావు, తహశీల్దార్ టి.సత్యనారాయణ, రణస్థలం జెడ్పీటీసీ టొంపల సీతారాం, నాయకులు జరగుళ్ల శంకరరావు, సనపల నారాయణరావు, బల్లాడ జనార్దనరెడ్డి, మూగి శ్రీరాములు, చిల్ల వెంకటరెడ్డి, మైలపల్లి కామరాజు, అంబటి రాంబాబు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తత అవసరం



రణస్థలం: మంటలు ఆర్పే విధానాన్ని వివరిస్తున్న అగ్నిమాపక అధికారులు



శ్రీకాకుళం క్రైమ్ : పెట్రోల్ బంక్ సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

రణస్థలం: పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని రణస్థలం అగ్నిమాపక అధికారి పైలా అశోక్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా చిల్లపేటరాజాం సమీపంలోని తిరుమలేశ లాజిస్టిక్ గ్యాస్ పరిశ్రమ, తాళ్లవలస పెట్రోల్ బంక్‌లో అగ్ని ప్రమాదాల నివారణపై మంగళవారం మాక్‌డ్రిల్ నిర్వహించారు. ప్రమాదాలను జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది కె.పోలినాయుడు, బి.ప్రసాద్, ఎ.రాము, జి.లక్ష్మణ, యు.రవి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం క్రైమ్: అగ్నిప్రమాదాలపై అవగాహన లేకపోతే ఆస్తి, ప్రాణనష్టం తప్పదని జిల్లా అగ్నిమాపక సహాయాధికారి ఎం.వరప్రసాద్ అన్నారు. నగరంలోని పలు దుకాణ సముదాయాలు, 80 ఫీట్ రోడ్డులోని ఇండియన్ పెట్రోల్ బంకు వద్ద కరపత్రాలు పంపిణీ చేసి ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లీడింగ్ ఫైర్‌మేన్ శృంగారనాయుడు, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

విలువలు పాటిస్తేనే సమాజ ప్రగతి



మాట్లాడుతున్న ప్రొఫెసర్ ఆర్.వెంకటరావు

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రతి వ్యక్తి విలువలు పాటించినప్పుడే సమాజంలో ప్రగతి, ప్రశాంతత సాధ్యమవుతుందని వివేకనందా స్కూల్ ఆఫ్ లా అండ్ లీగల్ స్టడీస్ చైర్మన్ ప్రొఫెసర్ ఆర్.వెంకటరావు అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలోని మహాత్మా జ్యోతిరావు పూలే న్యాయ కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం 'ప్రస్తుతం సమాజంలో విలువల ప్రాధాన్యత' అన్న అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తనకు ఎటువంటి కష్టం, నష్టం, సమస్య రాకూడదని ఎలా అనుకుంటాడో సమాజంలో మిగిలిన వారికి కూడా అలా జరగకూడదని భావించాలన్నారు. విద్యార్థులు సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలన్నారు. వృత్తిలో ఆర్థిక ప్రయోజనం కంటే విలువలకు ప్రాధాన్యమివ్వాలని అన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఎదుటవారికి సాయం అందిస్తూ ముందుకు సాగాలని వివరించారు.

వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు మాట్లాడుతూ ఎదుటివారికి హాని తలపెట్టాలన్న భావన దరి చేరకూడదన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సీహెచ్‌ఏ రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపాళ్లు ప్రొఫెసర్ బిడ్డిక అడ్డయ్య, డాక్టర్ ఎస్.ఉదయ్ భాస్కర్, న్యాయ విభాగం కోర్సు కో ఆర్డినేటర్ వై.రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

మత్స్యకార కుటుంబాలకు అరబిందో సాయం



చెక్కులు అందజేస్తున్న అరబిందో ప్రతినిధులు

రణస్థలం: విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం చింతపల్లి పంచాయతీకి చెందిన ముగ్గురు మత్స్యకారులు ఇతర ప్రాంతాలకు చేపలవేటకు వలస వెళ్లి చనిపోయారు. ఆయా కుటుంబాలకు పైడిభీమవరం పారిశ్రామికవాడలోని అరబిందో పరిశ్రమలో రూ.మూడేసి లక్షలు చొప్పున ముగ్గురుకు తొమ్మిది లక్షలను చెక్కు రూపంలో మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా అరబిందో పరిశ్రమ ప్రతినిధులు మాట్లాడుతూ చింతపల్లి గ్రామానికి చెందిన సూరాడ అప్పన్న, బర్రి అప్పన్న, బెవర మాసేను ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లి మృతి చెందారని చెప్పారు. కార్యక్రమంలో అరబిందో ప్రతినిధులు, చింతపల్లి గ్రామ పెద్దలు, మత్స్యకారులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యంతో ముందుకుసాగాలి



పాఠశాల వార్షికోత్సవంలో మాట్లాడుతున్న సూర శ్రీనివాసరావు

ఎచ్చెర్ల క్యాంపస్/ఎచ్చెర్ల: విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలని ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు సూర శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం తోటపాలెం ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన బోధన అందుతోందన్నారు. విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కళ్లేపల్లి తిరుపతిరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ నియామక పత్రాలు అందజేత

రణస్థలం: అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు అంకితభావంతో పని చేయాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ఎచ్చెర్ల మండలం కేశవరావుపేట పంచాయతీ కింతలిమిల్లు చెందిన మొదలవలస శిరీష, జి.సిగడాం మండలం సిగడాం గ్రామానికి చెందిన చిల్లా భారతీలకు కార్యకర్త పోస్టులు, చిలకపాలెం గ్రామానికి చెందిన పుట్టా స్వాతికి సహాయకురాలి పోస్టు సంబంధించిన నియామక పత్రాలను రణస్థలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ఎచ్చెర్ల సీడీపీఓ పాపినాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు పైడి భాస్కరరావు, కొత్తకోట సూర్యారావు, డొంక వెంకటరమణ, నాయిని సింహాచలం, ముద్దాడ గౌరి, కీర్తి సత్యం, పైడి నర్సింగరావు, మజ్జి రమణ, దున్న రాంప్రసాద్, కామేష్, సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మాస శివరాత్రి పూజలు



ఉమాజఠలేశ్వరునికి గంధంతో అభిషేకం

శ్రీకాకుళం కల్చరల్: నక్కవీధిలో ఉమాజఠలేశ్వర స్వామి ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు అశ్వినీకుమార్, మహేష్‌ల ఆధ్వర్యంలో నారికేళజలం, గంధంతో అభిషేకాలు చేశారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ

జి.సిగడాం: మండలంలోని చంద్రయ్యపేట ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు వివిధ దేశ, రాజకీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం పేకల రమేష్, ఉపాధ్యాయులు మక్కా గంగేశ్వరి, సతీష్ పట్నాయక్, పద్మావతి పట్నాయక్, కోటేశ్వరరావు, రమణ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.